www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

జనగామ మండలంలోవడగళ్ల
వానతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



4

హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 148 | మంగళవారం | 15 - 04 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4



# అంబేద్కర్ ఆలోచనలే మాకు ప్రేరణ

- ఘన నివాళ్లు అర్పించిన సీఎం రేవంత్!
- తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కలను సాధ్యం చేసింది అంబేద్కర్ రాజ్యాంగమే

తొలిఅడుగు, హైదరాబాద్ : భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ ఆలోచనలనే తమకు ప్రేరణ అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆయన ఆలోచనలకు అనుగుణంగానే తమ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ల పెంపు వంటి కీలక నిర్ణయాలతో సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని చెప్పారు. ఈ మేరకు నేడు అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి సీఎం ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం రేవంత్.. అట్టడుగు వర్గాలకు అవకాశాల కోసం అంబేద్కర్ పేరిట నాలెడ్జ్ సెంటర్లు, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ద్వారా నాణ్యమైన విద్య, రాజీవ్ యువ శక్తి పథకం ద్వారా యువతకు స్వయం ఉపాధి అందిస్తున్నట్లు తెలిపారు. ప్రజల హక్కుల కోసం అంబేద్కర్

**ప్రజల హక్కుల కోసం అంబేద్కర్ చేసిన పోరాటం ప్రపంచానికి ఆదర్శమని కొనియాడారు. ఆయన ఆశయాలను సాకారం చేయడానికి అందరూ కృషి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.**



2

చేసిన పోరాటం ప్రపంచానికి ఆదర్శమని కొనియాడారు. ఆయన ఆశయాలను సాకారం చేయడానికి అందరూ కృషి చేయాలని కోరారు. అంబేద్కర్ వల్లే తెలంగాణ.. బలహీన వర్గాలు, మహిళల సాధికారత కోసం అంబేద్కర్ అవిశ్రాంతంగా కృషిచేశారని గుర్తు చేశారు. దీర్ఘదృష్టితో దేశ భవిష్యత్తును ఊహించి, దార్శనికతతో రాజ్యాంగాన్ని రూపొందించి భావి తరాలకు స్ఫూర్తిగా నిలిచారని పొగిడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కలను సాధ్యం చేసింది అంబేద్కర్ రాజ్యాంగమేనని



## అయోధ్యకు బెదిరింపు

తొలిఅడుగు, లక్నో: ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య రామాలయ ట్రస్టుకు ఈమెయిల్ బెదిరింపు వచ్చింది. రామాలయం భద్రతకు సంబంధించి బెదిరింపులు వచ్చినట్టు పోలీసు సీనియర్ అధికారి ఒకరు సోమవారంనాడు తెలిపారు. దీనిపై

2

## రాజ్యంగ నిర్మాతకు రాష్ట్రపతి, ప్రధాని నివాళి!



తొలిఅడుగు, న్యూఢిల్లీ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా దేశ ప్రజలు ఆయనకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీలు నివాళులర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. వీరితో పాటు లోక్‌సభ స్పీకర్

2

## వెంటిలేషన్ వ్యవస్థ పునరుద్ధరణ



తొలిఅడుగు,అచ్చంపేట : శ్రీశైలం ఎడమ గట్టు సొరంగంలో 52 రోజులుగా సహాయక చర్య లు కొనసాగుతున్నాయి. టన్నెల్ లోపల

2

## మహిళకు సీఎం అభినందనలు

తొలిఅడుగు, హైదరాబాద్ : ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తోంది కాంగ్రెస్ సర్కార్ రేషన్‌కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ కూడా కాంగ్రెస్ హామీల్లో ఒకటి. ఇచ్చిన హామీ మేరకు ఉగాది కానుకగా కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో ఈ పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొదలుపెట్టారు. ఇప్పటి వరకు రేషన్ కార్డుదారులకు వస్తున్న దొడ్డు బియ్యానికి బదులుగా సన్న బియ్యాన్ని పేదలకు పంపిణీ చేస్తోంది.




ప్రతీ రేషన్‌కార్డుదారునికి ఆరు కిలోల చెప్పున్న సన్న బియ్యాన్ని ఇస్తున్నారు. రేషన్ షాపుల్లో సన్నబియ్యం రావడంతో పేదలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా.. సిద్ధిపేట జిల్లాకు చెందిన ఓ మహిళకు కూడా రేషన్‌కార్డు

2

## మాజీ మంత్రి మల్లారెడ్డి అల్లుడిపై కేసు



తొలిఅడుగు, హైదరాబాద్ : మాజీ మంత్రి మల్లారెడ్డి అల్లుడు మర్రి రాజశేఖర్ రెడ్డిపై ఇవాళ(సోమవారం) కేసు నమోదైంది. మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిపై యేసుబాబు అనే వ్యక్తి ఫిర్యాదుతో పోలీసులు చీటింగ్ కేసు నమోదు చేశారు. విజన్ ప్రాపర్టీ మేనేజ్‌మెంట్ సర్వీస్‌కు మర్రి రాజశేఖర్ రెడ్డి రూ.20 లక్షలు ఇవ్వాల్సి ఉండగా ఇవ్వలేదని యేసుబాబు ఫిర్యాదు చేశాడు. దీంతో మర్రి రాజశేఖర్ రెడ్డిపై పోలీసులు చీటింగ్ కేసు నమోదు చేశారు. విజన్ ప్రాపర్టీ మేనేజ్‌మెంట్ సర్వీస్ ద్వారా అరుంధతి హాస్పిటల్‌కు 40మంది సిబ్బందిని కేటాయించానని యేసుబాబు అన్నారు. మొత్తం రూ.50 లక్షలు ఇచ్చేందుకు రాజశేఖర్ రెడ్డి ఒప్పుకున్నాడని...

2

## కారులో ఊపిరాడక ఇద్దరు చిన్నారులు

తొలిఅడుగు, రంగారెడ్డి : జిల్లాలోని దామరగిద్దలో విషాదం చోటు చేసుకుంది. కారులో ఊపిరి ఆడక ఇద్దరు చిన్నారులు మృత్యువాత పడ్డారు. తనయ శ్రీ, అభినయ శ్రీ ఆడుకుంటూ ఇంటి ముందు పార్క్ చేసిన కారులోకి వెళ్లారు. వీరు కారులోకి వెళ్లిన వెంటనే డోర్ లాక్ అవడంతో ఊపిరాడక అల్లాడిపోయారు. ఆ తరువాత కొద్దిసేపటికే ప్రాణాలు కోల్పోయారు చిన్నారులు. తనయ శ్రీ, అభినయ శ్రీ అనే ఇద్దరు చిన్నారులు తల్లిదండ్రులతో కలిసి అమ్మమ్మ ఇంటికి వచ్చారు. పెద్ద వాళ్లంతా ఇంట్లో ఉండగా చిన్నారులు ఆడుకుంటూ బయటకు వచ్చారు. తాము కారులో ఆడుకుంటామని



పెద్దవాళ్లకు చెప్పారు చిన్నారులు. ఇందుకు వాళ్లు ఓకే చెప్పారు కూడా. దీంతో ఇంటి ఎదురుగా ఉన్న కారులోకి వెళ్లి ఆటల్లో మునిగిపోయారు. కానీ

2

## ఎస్సీ వర్గీకరణ జీవో విడుదల

తొలిఅడుగు, హైదరాబాద్ ప్రతినిధి : 30 ఏళ్ల పోరాటానికి తెరపడి ఎస్సీ వర్గీకరణ అమల్లోకి వచ్చిందని మంత్రివర్గ ఉపసంఘం ఛైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. విద్యా, ఉద్యోగాల్లో తక్షణం ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్లు అమలవుతాయని వెల్లడించారు. దీనికి సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్లు, జీవోలు జారీ చేసినట్లు తెలిపారు. తొలికాపీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కమిటీ అందించింది.సీఎంకు తొలి కాపీ : రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమల్లోకి వచ్చింది. దాదాపు 30



2

## పార్క్ హయత్‌లో అగ్నిప్రమాదం




తొలిఅడుగు, హైదరాబాద్ : వేసవి కాలంలో అగ్నిప్రమాదాలు తరచుగా సంభవిస్తూ ఉంటాయి. ఇటీవల కాలంలో నగరంలో పలు అగ్నిప్రమాదాలు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. వరుస అగ్నిప్రమాదాలతో నగరం

2

## టీటీడీ గోశాలలో భారీ అవినీతి

తొలిఅడుగు, అమరావతి : టీటీడీ నిర్లక్ష్యం కారణంగా తిరుపతిలోని ఎస్వీ గోశాలలో ఆవులు మృతిచెందాయని మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. ఈ నేపథ్యంలో టీటీడీ ఈవో శ్యామలరావు



2

# అయోధ్యకు బెదిరింపు

మొదటిపేజీ తరువాయి

పోలీసులు వెంటనే దర్యాప్తు చేపట్టారు. ఆదివారం రాత్రి ఈ బెదిరింపు మెయిల్ వచ్చింది. దీనికి సంబంధించి ఎక్కువ వివరాలను పోలీసులు వెల్లడించనప్పటికీ, తమిళనాడుకు చెందిన ఒక వ్యక్తి ఆంగ్లలో మెయిల్ చేసినట్టు వారు గుర్తించారు. కాగా, బెదిరింపు ఈమెయిల్‌పై రామాలయం ట్రస్టు కానీ, భద్రతా అధికారులు కానీ ఇంతవరకూ ఎలాంటి అధికారిక సమాచారం వెల్లడించలేదు. అయోధ్య రామాలయాన్ని 2024లో 13.5 కోట్ల మంది దర్శించారు. తాజ్ మహల్ సందర్శకులను దాటి ఈ రికార్డును ఆయోధ్య రామాలయం సొంతం చేసుకుంది.

# రాజ్యాంగ నిర్మాతకు రాష్ట్రపతి, ప్రధాని నివాళి!

మొదటిపేజీ తరువాయి

ఓం బిర్లా, రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్, రాజ్యసభలో సభా నాయకుడు జెపి నడ్డా, రాజ్యసభ ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, కేంద్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పించారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఆ మహనీయునికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. అట్టడుగు వర్గాలకు అవకాశాల కోసం అంబేద్కర్ పేరిట నాలెడ్జ్ సెంటర్లు, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. రాజీవ్ యువ శక్తి పథకం ద్వారా యువతకు స్వయం ఉపాధి అందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రజల హక్కుల కోసం అంబేద్కర్ చేసిన పోరాటం ప్రపంచానికి ఆదర్శమని, ఆయన ఆశయాలను సాకారం చేయడానికి అందరూ కృషి చేయాలని సీఎం రేవంత్ అన్నారు. ఇక నాంపల్లిలోని బీజేపీ ఆఫీస్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షుడు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ క్రమంలో రాష్ట్ర బీజేపీ నాయకులు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# పార్క్ హయత్‌లో అగ్నిప్రమాదం

మొదటిపేజీ తరువాయి

ఇప్పుడు తాజాగా ఓ ప్రముఖ హోటల్‌లో మంటలు చెలరేగాయి. పెద్ద ఎత్తున మంటలు వ్యాపించడంతో హోటల్ సిబ్బంది వెంటనే అప్రమత్తమైంది. అయితే ఇదే హోటల్‌లో హైదరాబాద్ సన్‌రైజర్స్ టీం కూడా బస చేయడంతో ఒకింత ఆందోళన నెలకొంది. ఇంతకీ ఏం జరిగిందో ఇప్పుడు చూద్దాం. నగరంలోని బంజారాహిల్స్ పార్క్‌హయత్‌లో ఈరోజు (సోమవారం) ఫైర్ యాక్సిడెంట్ జరిగింది. పార్క్‌హయత్‌లోని మొదటి అంతస్తులో ఒక్కసారిగా మంటలు ఎగిసిపడ్డాయి. దట్టమైన పొగలు అలముకున్నాయి. వెంటనే అప్రమత్తమైన హోటల్ సిబ్బంది అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. హుటాహుటిన అక్కడకు చేరుకున్న ఫైర్ సిబ్బంది త్వరితగతిన మంటలను అదుపులోకి తీసుకు వచ్చారు. అయితే ప్రమాదం ఎలా జరిగింది... మంటలు ఏ విధంగా అంటుకున్నాయి అనే వివరాలు మాత్రం తెలియాల్సి ఉంది. అయితే పార్క్‌హయత్ హోటల్‌లోనే హైదరాబాద్ సన్‌రైజర్ టీం బస చేస్తోంది. ఈ హోటల్‌లోనే ప్రమాదం జరగడంతో అభిమానులు ఒకింత భయాందోళనకు గురయ్యారు. కానీ సన్‌రైజర్ టీంకు ఎలాంటి ప్రమాదం జరగలేదని.. ప్లేయర్లు అంతా సేఫ్‌గా ఉన్నారని హోటల్ సిబ్బంది తెలపడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

# వెంటిలేషన్ వ్యవస్థ పునరుద్ధరణ

మొదటిపేజీ తరువాయి

సహాయక చర్యలు చేపడుతున్న సిబ్బందికి ఆక్సిజన్ అందించడానికి వెంటిలేషన్ వ్యవస్థను పునరుద్ధరించారు. మట్టి తవ్వకాలు జరుగుతున్నాయి. 5 ఎస్కవేటర్ల ద్వారా మట్టి తవ్వకాలు చేపడుతూ కన్వేయర్ బెల్ట్ ద్వారా బయటికి తరలిస్తున్నారు. టన్నెల్ వద్ద సహాయక బృందాల ఉన్నతాధికారులతో ప్రత్యేక అధికారి శివ శంకర్ లోతేటీ సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఆయన మాట్లాడుతూ సహాయక బృందాలు నిర్విరామ ంగా సేవలందిస్తూ, ఎంతో నిబద్ధతతో పని చేస్తున్నాయని, సొరంగంలో సహాయక చర్యలు నిరంతరం కొనసాగుతున్నాయని అన్నారు . టన్నెల్ లోపల అత్యధికంగా ఉన్న మట్టిని ఎస్కవేటర్ల సహాయంతో కన్వేయర్ బెల్ట్ ద్వారా బయటకు తరలించే ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని వివరించారు. డి వాటరింగ్ ప్రక్రియ కొనసాగుతుందని, సొరంగంలో సహాయక చర్యల్లో పాల్గొంటున్న సహాయక సిబ్బందికి అవసరమైన ఆక్సిజన్ అందించేందుకు వెంటిలేషన్ వ్యవస్థను మెరుగుప రుస్తున్నట్లు వెల్లడించా రు. సహాయక బృందాలు భద్రతకు సంబంధించి అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ సమీక్షలో సింగరేణి మైన్స్ రెస్క్యూ జనరల్ మేనేజర్ బైద్య, ఎస్‌డీఆర్ఎఫ్ అధికారి గిరిధర్ రెడ్డి, జేపీ కంపెనీ సీనియర్ ప్రాజెక్టు ఇంజనీర్ సంజయ్ కుమార్ సింగ్ ,హైడ్రాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీ గోశాలలో భారీ అవినీతి



మొదటిపేజీ తరువాయి

తీవ్రంగా ఖండించారు. భక్తుల మనోభావాలను భూమన కరుణాకర్ రెడ్డి దెబ్బతీస్తున్నారని మండిపడ్డారు. ఆవులు చనిపోయాయని అసత్య ప్రచారం చేశారని అన్నారు. టీటీడీ గోశాలలో వంద గోవులు మృతి చెందాయని మాజీ చైర్మన్ భూమన చేసిన వ్యాఖ్యలు కుట్రపూరితంగా ఉన్నాయని శ్యామలరావు అన్నారు. టీటీడీ గోశాలలో ఎలాంటి నిర్లక్ష్యం లేదని, గోవులను తల్లిలా భావించి, ఎప్పటికప్పుడు దాణా అవసరమైన వైద్య సేవలను అందిస్తున్నామని చెప్పారు. ఎక్కడో మృతి చెందిన గోవుల ఫొటోలను, గత పాలనలో గోశాలలో మరణించిన గోవుల ఫొటోలను చూపించి అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. గత పాలనలో మరణించిన గోవుల ఫొటోలను, తేదీలను మార్చి, ప్రస్తుతం చనిపోయినట్లుగా ఫొటోలను మీడియాకు చూపించారని తెలిపారు. గత మూడు నెలల్లో 43 ఆవులు మాత్రమే అనారోగ్యంతో చనిపోయాయని తెలిపారు. వాటికి పోస్టుమార్టం చేయలేదనడం మాత్రం అవాస్తవమని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో గోశాల నిర్వహణలో అనేక అక్రమాలు జరిగాయని శ్యామలరావు తెలిపారు. మార్చి 2021 నుంచి మార్చి 2024 వరకు భారీ అక్రమాలు చోటుచేసుకున్నాయని తెలిపారు. నాచు పట్టేసిన నీళ్లనే గోవులకు పట్టించారని పేర్కొన్నారు. పురుగులు పట్టేసి వినియోగించుకోలేని నీళ్లను గోవులకు పట్టిస్తారా అని మండిపడ్డారు. భూమన చైర్మన్‌గా ఉన్న సమయంలో కాలం చెల్లిన మందులు, పురుగులు పడ్డ దాణాను పంపిణీ చేసినట్లు వారి పాలనలో విజిలెన్స్ నివేదిక స్పష్టం చేస్తోందని చెప్పారు. గోశాల ఆవరణలో చెల్లాచెదురుగా మెడిసిన్స్ పడేశారని అన్నారు. హిందువుల మనోభావాలతో ముడిపడి ఉన్న అంశంపై జాగ్రత్తగా ఉండాలి కదా అని ప్రశ్నించారు. గత ఐదేళ్లలో చనిపోయిన ఆవుల వివరాలను దాచిపెట్టారని అన్నారు. ఆవులు లేని గోశాలకు దాణా పేరుతో నిధులు దుర్వినియోగం చేశారని ఆరోపించారు. 2023లో గోశాలకు విజిలెన్స్ అధికారులను రానివ్వలేదని అన్నారు.

# కారులో ఊపిరాడక ఇద్దరు చిన్నారులు

మొదటిపేజీ తరువాయి

చిన్నారులు కారులోకి వెళ్లిన వెంటనే కారు డోర్ లాక్ అయ్యింది. కొద్దిసేపు ఆడిన చిన్నారులు కారు మొత్తం లాక్ పడిపోవడంతో ఊపరి ఆడక అవస్థలు పడ్డారు. కార్ డోర్ తీసేందుకు ప్రయత్నించినప్పటికీ అది రాలేదు. పెద్దవాళ్లను పిలిచేందుకు ఎంత ప్రయత్నించినప్పటికీ వీరి మాటలు బయటకు వినిపించలేదు. దీంతో కాసేపు కారులో ఊపిరి అందక ఇబ్బంది పడిన చిన్నారులు ఆ తరువాత ప్రాణాలు విడిచారు. అయితే చిన్నారులు కారులో వెళ్లి ఆడుకుంటున్న విషయాన్ని పెద్దలు మరిచిపోయారు. కాసేపటి చిన్నారులు ఇంకా రాలేదని వారు వెళ్లి కారులో చూడగా అప్పటికే ఇద్దరు చిన్నారులు కూడా కారులో విగతజీవులుగా పడి ఉన్నారు. వెంటనే వారిని హుటాహుటిన చేవెళ్ల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. అప్పటికే ఆ ఇద్దరు చిన్నారులు శ్వాస తీసుకోలేక ప్రాణాలు కోల్పోయారని వైద్యులు నిర్ధారించారు. ఇద్దరు చిన్నారులు ఒకేసారి మరణించడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. విషయం తెలిసిన పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని ఏం జరిగింది అనే దానిపై ఆరా తీస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఏది ఏమైనా.. అమ్మమ్మ ఇంటికి వచ్చి ఆడుకుంటూ చిన్నారులు ఇలా కారులో ఊపిరాడక చనిపోవడం ఆ ప్రాంతంలో తీవ్ర విషాదాన్ని నింపింది.

# మాజీ మంత్రి మల్లారెడ్డి అల్లుడిపై కేసు

మొదటిపేజీ తరువాయి

పలు దఫాలుగా రాజశేఖర్ రెడ్డి రూ.30 లక్షలు చెల్లించాడని చెప్పాడు. ఆ తర్వాత మిగిలిన డబ్బులు ఇవ్వాలని అడిగితే రాజశేఖర్ రెడ్డి స్పందించలేదని యేసుబాబు ఫిర్యాదు చేశాడు. డబ్బులు ఇవ్వడం లేదంటూ యేసుబాబు పోలీసులను ఆశ్రయించాడు. రాజశేఖర్ రెడ్డిపై చట్టం ప్రకారం చీటింగ్ కేసు నమోదు చేశారు. పోలీస్ స్టేషన్‌లో 316/2,318(4) సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ కేసులో నేరం రుజువైతే మర్రి రాజశేఖర్ రెడ్డికి ఐదేళ్లు శిక్ష విధించే అవకాశం ఉంది. గత ఎన్నికల్లో మల్కాజ్‌గిరి బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా మర్రి రాజశేఖర్ రెడ్డి గెలిచిన విషయం తెలిసిందే.

# మహిళకు సీఎం అభినందనలు

మొదటిపేజీ తరువాయి

ద్వారా సన్న బియ్యం వచ్చింది. దీంతో ఎంతో ఆనందం వ్యక్తం చేసిన ఆ మహిళ.. తన ఆనందాన్ని నలుగురితో పంచుకోవాలని అనుకుంది. అనుకున్నదే తడవుగా ఆమె చేసిన ఓ పనితో స్వయంగా ముఖ్యమంత్రి అభినందలను పొందింది. ఇంతకీ సిద్దిపేట మహిళ ఏం చేసింది... సీఎం రేవంత్ రెడ్డి ప్రశంసలు ఏంటో ఇప్పుడు చూద్దాం. సిద్ధిపేట జిల్లా అక్బర్ పేట గ్రామానికి చెందిన లక్ష్మి అనే మహిళకు రేషన్‌కార్డు ద్వారా 24 కిలోల సన్నబియ్యం వచ్చింది. ఇన్ని రోజులుగా దొడ్డు బియ్యం వస్తుండగా.. ఇప్పుడు సన్న బియ్యం రావడం పట్ల ఆనందం వ్యక్తం చేసింది. అంతటితో ఆగకుండా తనకు వచ్చిన 24 కిలోల సన్న బియ్యంతో ఊరందిరినీ పిలిచి సహపంక్తి భోజనం పెట్టింది. దీంతో ఆ ఊరి ప్రజలు కూడా సన్న బియ్యంతో వండిన భోజనాన్ని కడుపారా తిన్నారు. ఈ విషయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దకు చేరింది. దీంతో లక్ష్మిని అభినందించారు సీఎం. ఈ విషయాన్ని ఎక్స్ వేదికగా తెలియజేశారు సీఎం రేవంత్.




# అంబేద్కర్ ఆలోచనలే మాకు ప్రేరణ..

మొదటిపేజీ తరువాయి



అన్నారు. ఆయన స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల అభ్యున్నతి కోసం కట్టుబడి పనిచేస్తోందన్నారు. దళితుల అభ్యున్నతిలో తెలంగాణ రాష్టం దేశానికి మార్గదర్శకంగా నిలపడగమే తమ లక్ష్యం అని పేర్కొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ జీవో విడుదల

మొదటిపేజీ తరువాయి

ఏళ్ల పాటు వర్గీకరణ కోసం జరిగిన పోరాటానికి ప్రతిఫలంగా అమల్లోకి తీసుకొస్తూ సర్కారు ఉత్తర్వులు, నిబంధనలు జారీ చేసింది. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి రోజును వర్గీకరణ అమలు తేదీగా పేర్కొంటూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఎస్సీ వర్గీకరణపై ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం ఉత్తర్వుల తొలి కాపీని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అందించింది. అందరి సూచనలతోనే వర్గీకరణ అనంతరం జరిగిన మీడియా సమావేశంలో కమిటీ సభ్యులు మాట్లాడారు. ఎస్సీల్లోని 59 ఉపకులాలను ఏకసభ్య కమిషన్ సిఫార్సుల మేరకు అందరి సూచనలనూ పరిగణనలోకి తీసుకొని మూడు గ్రూపులుగా విభజించినట్లు ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. దేశంలో ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని మంత్రి చెప్పారు. ప్రిఫరెన్షియల్ విధానం ఎస్సీ వర్గీకరణ అమల్లోకి రావడంతో ప్రభుత్వ ఉద్యోగాలను క్రమబద్ధంగా, సమాన పద్ధతిలో భర్తీ చేసేందుకు ప్రభుత్వం ప్రిఫరెన్షియల్ విధానాన్ని అవలంభించనుంది. ఆగస్టుకు ముందు ఇచ్చిన నోటిఫికేషన్లకు వర్గీకరణ రిజర్వేషన్లు వర్తించవని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టంచేశారు. వర్గీకరణ కోసం ఆగస్టు నుంచి కొత్త నోటిఫికేషన్లు నిలిపివేసినట్లు మంత్రి చెప్పారు. త్వరలోనే కొత్త ఇవ్వనున్నామని వాటిలో ఎస్సీ వర్గీకరణ ప్రకారం రిజర్వేషన్లు అమలవుతాయని చెప్పారు.

# యూత్ కాంగ్రెస్ స్ఫూర్తితో...

- ప్రభుత్వ పథకాలతో పాటు
- మొక్కలు నాటేందుకు విస్తృత ప్రచారం
- వచ్చే వర్షాకాలం నాటికి కార్యాచరణ రూపొందిస్తాం
- రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్



తొలిఅడుగు, గజ్వేల్, ఏప్రిల్ 14 : రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమానికి యూత్ కాంగ్రెస్ శ్రీకారం చుట్టగా, వచ్చే వర్షాకాలం నాటికి ప్రణాళిక రూపొందించి అమలు చేస్తామని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అంక్షారెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమ%శీ% చేపట్టగా, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ తదితర ప్రముఖులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల ప్రచారంతో పాటు మొక్కలు నాటే కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత ప్రచారం చేపట్టి పెద్ద ఎత్తున యువజన కాంగ్రెస్ భాగస్వామ్యం కావాలని ఆకాంక్షించారు. డాక్టర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా యూత్ కాంగ్రెస్ మొక్కలు నాటే స్ఫూర్తిని అభినందిస్తూ, ఆ మహానుభావుడు ఇచ్చిన స్ఫూర్తి, సామాజిక, రాజ్యాంగ పరిరక్షణకు యూత్ కాంగ్రెస్ కృషి చేయాలని స్పష్టం చేశారు. అంతరించిపోతున్న అడవుల పరిరక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుండగా, చక్కటి ఆరోగ్యకర వాతావరణం, భావితరాల భవిష్యత్తు కోసం మొక్కలు నాటి సంరక్షించే బాధ్యతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవ్వాలని వివరించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, నియోజకవర్గ అధ్యక్షులుఅజహార్ ఆయా నియోజకవర్గాలు, మండలాల యూత్ కాంగ్రెస్ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం



తొలిఅడుగు, గజ్వేల్, ఏప్రిల్ 14 : సిద్దిపేట జిల్లా గజ్వేల్ బస్ స్టాండ్ వద్ద సోమవారం శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివెంద్రం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ బస్ డిపో మేనేజర్ పావన్,శ్రీ సత్యసాయి బాబా సేవా సమితి నాయకులతో కలిసి చలివేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్సీ యాదవ రెడ్డి మాట్లాడుతూ ప్రజల దాహార్తి తీర్చడంలో చలివేంద్రాలు ఉపయోగపడతాయని, గజ్వేల్ బస్ స్టాండ్ లో సత్యసాయి బాబా సేవ సమితి వారు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని, అన్నారు ఈ కార్యక్రమంలో కొండపోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ నాయకులు శ్రీహరి,రాజయ్య,ప్రవీణ్, సత్య సాయి సేవా సమితి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వరి ధ్యాన్యం కొనుగోలు కేంద్రన్ని రిబన్ కట్ చేసి ప్రారంభించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.






తొలి అడుగు, మణుగూరు ఏప్రిల్ 14: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం గడ్డిగూడెం గ్రామంలో డీసీఎంఎస్ వరి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా వచ్చి రిబ్బన్ కట్ చేసి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్ష పార్టీ అని రైతుల కొరకు దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా 2లక్షల రూపాయలు రుణమాఫీ చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని కింట సన్నబియానికి 500రూ బోనస్ ఇచ్చి రైతు కష్టానికి ప్రతిఫలం చూపించే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని రైతులు ఎవరు కూడా దళారులను నమ్మి మోసపోకూడదని రైతులంతా కూడా పండించినటువంటి పంట కొనుగోలు కేంద్రంలోని అమ్మి మంచి లాభాలను పొందాలని తెలియజేశారు. ఏ గ్రేడ్ సన్నబియ్యానికి క్వింటాకు 2320రూపాయలు కామన్ గ్రేడ్ దొడ్డు రకం క్వింటాకు 2300రూపాయలు ప్రభుత్వం అందజేస్తుందని తెలియజేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు. ఈ యొక్క కార్యక్రమానికి ఏడీ తాతారావు, ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణ వేడుకలు



తొలి అడుగు, ధర్మారం, ఏప్రిల్ 14 : ధర్మారం మండలంలోని న్యూ కొత్తపల్లి గ్రామ లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణం వైభవంగా పురోహితులచే నిర్వహించబడింది, పొనుగోటి అనిత నవీన్ రావు, పాలమాకుల మంజుల మాధవరెడ్డి, చింతల ఉమా మహేశ్వరి మహేశ్వర్ రెడ్డి ధర్మకర్తలు కళ్యాణానికి దంపతులు కళ్యాణం నిర్వహించారు, ఉత్తర్ల మల్లేశ్వరి రవి దంపతులు స్వామివారికి శతగోపురం హారతి తాంబూలం తీర్థ ప్రసాదాల వస్తువులు స్వామివారికి సమర్పించినారు పాల్గొన్న కమిటీ సభ్యులు స్వామి వారి భక్తులు అధ్యక్షులు ఉత్తర్ల నర్సయ్య ఉపాధ్యక్షులు రాగుల మల్లేశం ప్రధాన కార్యదర్శి నందాల మల్లేశం,ఉత్తర్ల మల్లేష్ జెట్టి గంగయ్య నరసింహస్వామి ఆలయ కమిటీ సభ్యులు మరియు న్యూ కొత్తపల్లి చామనపల్లి గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ను యువత ఆదర్శంగా తీసుకోవాలి



తొలి అడుగు, నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 14 : భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలు సోమవారం వర్ని చౌరస్తా లో వర్ని రోడ్డు మాల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నిజామాబాద్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ రాజా వెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పంచశీల పథకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ మేధావి డాక్టర్ అంబేద్కర్ ను యువత ఆదర్శంగా తీసుకోవాలని, వ్యక్తి జీవితాన్ని మార్చేది చదువు ఒక్కటే అని అందుకోసం ప్రతి ఒక్కరు ఉన్నత చదువులు చదవాలని సూచించారు. అనంతరం వర్ని రోడ్డు మాల సంఘం సభ్యులు వర్ని చౌరస్తా నుండి పులాంగ్ చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వర్ని రోడ్డు మాల సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శి రామచంద్ర గైక్వాడ్, ముత్యాల మారుతి ,నగర మాజీ మేయర్ దండు నీతూ కిరణ్, దళిత నాయకులు సోషల్ వర్కర్ బంగారు సాయిలు, సంఘ గౌరవ అధ్యక్షులు దండు చంద్రశేఖర్, ఆకాష్, నాగరాజ్, చిరంజీవి, శోబన్, అడ్వకేట్ రామన్న, వివిధ పార్టీల నాయకులు సంఘ సభ్యులు టి రాజు, అశోక్, రాజేందర్, శివా, నందు, భీమ్రావు నాందేవ్ అజయ్ సీమ గంగాధర్, కమల బాయ్, గంగాధర్, సంజీవయ్య, శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నెల్లుట్ల గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి



తొలిఅడుగు, జనగామ, ఏప్రిల్ 14 : ఈరోజు నెల్లుట్ల గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి పురస్కరించుకొని బి.ఆర్.ఎస్ పార్టీ నెల్లుట్ల గ్రామ శాఖ అధ్యక్షులు నల్ల రాహుల్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జనుతుల సుధీర్ రెడ్డి నల్ల మైసయ్య నల్ల స్వామి మాజీ వార్డ్ సభ్యులు జెగ్గం అశోక్ లింగమూర్తి గొంగల్ల వెంకటయ్య ఎండి రియాజ్ మారబోయిన శేఖర్ సోమరాజు చిటూర్ అమృత్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా బట్టలు పంపిణీ చేసిన వైట్ అండ్ వైట్ యజమాని గజ్జి మధు



తొలిఅడుగు, జనగామ, ఏప్రిల్ 14 : జనగామ పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న గుడిసె వాసులకు గ్రీన్ మార్కెట్ వద్ద ఉన్న పేపర్ కార్మికులకు భగత్ సింగ్ చమ్మన్ వద్ద గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ గుడిసేవాసులకు పంపిణీ చేసి ఘనంగా బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు జరిపించిన జనగామ అమ్మ ఫౌండేషన్ టీం ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజు మాట్లాడుతూ ఈరోజు బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా వైట్ అండ్ వైట్ యజమాని గజ్జి మధు మానవత్వంతో పేద కుటుంబాలకు బట్టలను అందించి మానవత్వాన్ని చాటుకున్నారని సందర్భంగా నీకోసం జీవిస్తే నీలోనే జీవిస్తావు అదే జనం కోసం జీవిస్తే జనం హృదయంలో నిలిచిపోతావు అనే బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయంలో అందరూ భాగస్వాములు కావాలని ప్రజలకు యువతకు పిలుపునిచ్చారు సేవా కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ ప్రతినిధులు చిక్కుడు నాగేష్ కాగితాల సాయి ప్రణవ్ కాగితాల వికాస్ ఇస్లావత్ శ్రీకాంత్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు ఏకాగ్రతతో చదివి తమ లక్ష్యాలను సాధించాలి

తొలి అడుగు, నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 14 : విద్యార్థులు ఏకాగ్రతతో చదివి తమ లక్ష్యాలను సాధించాలని సీపీ సాయిచైతన్య సూచించారు. ఆదివారం రాత్రి డిచ్ పల్లి మండలం సుద్దపల్లి ఆశ్రమ్ హైస్కూల్ ను సందర్శించారు. విద్యార్థులకు భోజనం వడ్డించి వారితో సహపంక్తి భోజనం చేశారు. అనంతరం కంప్యూటర్ రూమ్, లైబ్రరీ రూమ్,మెడికల్ రూమ్,కిచెన్ సెక్షన్ లో గల వసతులను తనిఖీ చేశారు. వాటిని ఏ విధంగా వాడుకుంటున్నారో విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మట్లాడారు. విద్యార్థి దశ నుంచి ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలని సూచించారు. విద్యార్థులు ఏకాగ్రతతో చదివి తమ లక్ష్యాలను సాధించవచ్చన్నారు. ఈసందర్భంగా నో స్మోకింగ్,నో డ్రింకింగ్,నో డ్రగ్స్ నినాదాలను విద్యార్థులకు తెలియజేశారు. ఈకార్యక్రమంలో డిచ్ పల్లి సీఐ మల్లేష్,డిచ్ పల్లి ఎస్సై ఎం.డి. షరీఫ్,ఆశ్రమ్ హై స్కూల్ టీచర్లు,సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుకుందాం -అంక్షరెడ్డి

తొలిఅడుగు, గజ్వేల్, ఏప్రిల్ 14 : పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అంక్షారెడ్డి అన్నారు సోమవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ప్రాంగణంలో మొక్కలు నాటిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అంక్షారెడ్డి మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరిగిందని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని విజ్ఞప్తి చేశారు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తిని కొనసాగిస్తూ, వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని అన్నారు, ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొనగారి రాజు,ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ నాయకులు సమీర్, గుంటుకు శ్రీనివాస్,అజార్, నాగరాజు నేత, సుఖేందర్ రెడ్డి,జకీర్,అరుణ్,శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ ఆశయాలను ఆచరించాలి

తొలిఅడుగు, గజ్వేల్, ఏప్రిల్ 14 : భారత రాజ్యాంగ రూపశిల్పి,బడుగువర్గాల ఆశాజ్యోతి, న్యాయశాస్త్రవేత్త, ప్రజాస్వామ్య పరిరక్షకుడు, సంఘసంస్కర్త మహామేధావి భారతరత్న డా %దీ =% అంబేద్కర్ గారి 134వ జయంతి సందర్భంగా జప్తి సింగయపల్లి గ్రామం లో బిజెపి ఆధ్వర్యంలో మహనీయుడుకి నేడు నివాళి అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షుడు ఉప్పల అర్విన్ మరియు నాయకులు తోడేటి ప్రవీణ్, బొమ్మగల వంశీ, రామ్ శేఖర్, ఆకాష్, గురు ప్రసాద్, గురుదాస్ కిరణ్, బొమ్మగళ చింటు తదితరు పాల్గొన్నారు.



## హైదరాబాద్ రవీంద్రభారతిలో “నృత్య మాల నాట్య కళామండలి

తొలిఅడుగు, జనగామ, ఏప్రిల్ 14 : హైదరాబాద్ రవీంద్రభారతిలో “నృత్య మాల నాట్య కళామండలి వెల్ఫేర్ సొసైటీ సిరి ఆర్ట్స్”,వారు నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ(రాజ్యసభ సభ్యులు) ఆర్.కృష్ణయ్య చేతుల మీదుగా శాలువా మెమెంటో అందుకున్న బాలస్వామి యాదవ్, జనగామ జిల్లా, నర్మెట్ట మండలం, హన్మంతాపూర్ గ్రామానికి చెందిన శ్రీ గోడ్డటి బాలస్వామి యాదవ్, హర్షం వ్యక్తం చేశారు.




## జనగామ మండలంలోవడగళ్ల వానతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి - సిపిఎం

తొలిఅడుగు, జనగామ, ఏప్రిల్ 14 : 13వ తేదీ సాయంకాలం కురిసిన వడగళ్ల వానతో జనగామ మండలంలోని సిద్దంకి, ఎల్లంల, పెంబర్తి, పసరమడ్ల, గ్రామాలలో రైతులు తీవ్రంగా నష్టపోయారు. వరి కోతకు వస్తున్న సమయంలో అస్మాత్తుగా కురిసిన వడగళ్ల వానతో రైతుల వరి పంటల ధాన్యం నేలరాలాయి. ప్రధానంగా సిద్దంకి గ్రామంలో ఎల్లంల గ్రామంలో నూటికి నూరుపాళ్ళు వడగళ్ల వానతో వరి ధాన్యం నేలరాలిపోయింది. వడగళ్ల వానతో నష్టపోయిన రైతులు రైతులు కన్నీరు మున్నీరుగా క్షేత్ర పరిశీలనకు వచ్చిన సిపిఎం బృందం ముందు వారి బాధలు చెప్పుకుంటూ ఏడ్చారు.



క్షేత్ర పర్యటన చేసిన సిపియం బృందం రైతులకు భరోసానిచ్చి ప్రభుత్వంతో పోరాడైన నష్టపరిహారం సాధిద్దామని ఓదార్చింది. సిద్దెంకి, ఎల్లంల పెంబర్తిలో గ్రామాలలో 90శాతానికి పైగా నష్టపోయారు. ప్రధానంగా నూటికి ఐదుగురు మాత్రమే వరి పంటలు పోసుకొని కుప్పలు ఇంటికి చేర్చుకోగా 95% మంది రైతులు వడగళ్ల బారినబడి పూర్తిగా నష్టపోయారు. 30% నష్టపోయిన రైతాంగానికి ఎకరానికి 10వేలు 90% శాతం నష్టపోయిన రైతులకు ఎకరానికి 30,000వేలు నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించాలని సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి డిమాండ్ చేశారు. కలెక్టర్ వెంటనే స్పందించి పరిశీలన బృందాలను పంపించి రిపోర్ట్ తెప్పించుకొని సత్వర న్యాయం జరిపించాలని ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కమిటీ సభ్యుడు ఉపేందర్ కోరారు. సిద్దంగి గ్రామానికి చెందిన రైతులు గురజాల లక్ష్మీనరసింహారెడ్డి, బోళ్ళ అంజయ్య, మడిపల్లి సుధాకర్, గాజుల నరసయ్య,దొమ్మాల సుధాకర్ రెడ్డి,నాయిని బాలకృష్ణారెడ్డి, పుప్పాల కర్ణాకర్, పుప్పాల మల్లేష్, ఎల్లంల గ్రామం లో బండ సత్తయ్య,కంతి యాదగిరి, బక్క బాలయ్య, జడల అబ్రహం, బిర్రుబాలయ్య, పసరమడ్ల గ్రామంలో బెజ్జరమైన మల్లేష్, మచ్చ యాదగిరి, గంధముల్ల యాదగిరి, గంధముల్ల లింగయ్య, బీమా దుర్గయ్య, బోలాసు యాదగిరి తదితరులు నాలుగు గ్రామాల పర్యటనలో వీరితోపాటు రైతులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా హం సాత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీ నాయకులు కలిసి మజ్జిగ పంపిణీ



తొలిఅడుగు, జనగామ, ఏప్రిల్ 14 : ఈరోజు హం సాత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో.. జనగామ బిఆర్ఎస్ ముస్లిం మైనార్టీ నాయకులు కలిసి జనగామ రైల్వే స్టేషన్ ప్రాంగణంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు అనంతరం హం సాత్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మహమ్మద్ యాకూబ్ పాషా మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అన్ని వర్గాల ప్రజలు ఉన్నత స్థాయిలో ఎదగాలని ఉన్నత చదువులు చదవాలని వారు ఎంతో కృషి చేశారని అందరికీ సమాన హక్కులు కలిగేలా రాజ్యాంగాన్ని రాశారని వారు రచించిన రాజ్యాంగం ద్వారా ముస్లిం మైనార్టీలకు కూడా ఎంతో మేలు జరుగుతుందని కావున అలాంటి మహనీయుని జయంతి సందర్భంగా మా వంతుగా ముస్లిం మైనార్టీ నాయకులము కలిసి ఈరోజు మజ్జిగ పంపిణీ చేయడం మాకు ఎంతో ఆనందంగా ఉందని ఇలాగే ప్రతి సంవత్సరం మా హం సాత్ ఫౌండేషన్ ద్వారా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తామని ఈ కార్యక్రమానికి సహకరించిన అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మైనార్టీ టౌన్ అధ్యక్షులు మొహమ్మద్ సలీం మాజీ టౌన్ అధ్యక్షులు సయ్యద్ జాంగిర్ హుస్సేన్. నాయకులు సాజిద్ భాయ్. షబాబ్ కమిటీ అధ్యక్షులు అబ్దుల్ షకీల్. గులాం భాయ్. అడ్వకేట్ జమాల్ షరీఫ్ . నాయకులు సయ్యద్ కుర్రం హుస్సేన్. రిజ్వాన్. అమీర్. బిఆర్ఎస్ నాయకులు రామకృష్ణ. షఫీ. ఆజాం. ఫజల్. ఫసి. జీవన్ గ్రీన్ హోప్ సొసైటీ వ్యవస్థాపకులు దూసరి ధనలక్ష్మి శ్రీకాంత్ .మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మునిసిపల్ కార్యాలయంలో అంబేద్కర్ 134 వ జయంతి

తొలిఅడుగు, గజ్వేల్, ఏప్రిల్ 14 : డా,, బి. ఆర్. అంబేద్కర్ గారి 135 వ జయంతి సందర్భంగా కమీషనర్ గోల్కొండ నర్సయ్య గారు ఆయన విగ్రహానికి మరియు కార్యాలయంలోని చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో కార్యాలయ సెక్షన్ హెడ్స్ మరియు సిబ్బంది పలుగోనడం జరిగినది.



## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసిన నివాళులర్పించిన దళిత సంఘ నాయకులు

తొలి అడుగు, చిన్నకోడూరు, ఏప్రిల్ 14 : చిన్న కోడూరు మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు మాల సంఘం అధ్యక్షుడు కడారి కనకయ్య పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కాముని శ్రీనివాసు మాట్లాడుతూ బోధించు సమీకరించు పోరాడు అనే నినాదంతో ప్రతి ఒక్కరు విద్యావంతులు కావాలని అంబేద్కర్ అన్నారు మాజీ ఎంపీపీ కూర మాణిక్య రెడ్డి మరియు మాజీ సర్పంచి ఉమేష్ చంద్ర దళిత సంఘ నాయకులు సత్తయ్య బాలయ్య రవి కృష్ణ అరుణ్ అనిల్ సాయి బాబు మరియు అన్ని కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో బాబా సాహెబ్ కు ఘన నివాళి

తొలి అడుగు నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 14 :టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. నగరంలోని పూలాంగ్ చౌరస్తాలో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్, కారర్యదర్శి నేతికుంట శేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గైని గంగారాం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం సతీశ్, జిల్లా సహాధ్యక్షులు పెద్దోళ్ల నాగరాజు, చిట్టి నారాయణరెడ్డి, జిల్లా కోశాధికారి దినేశ్ బాబు, సంయుక్త కార్యదర్శులు జాఫర్ హుస్సేన్, పార్థసారథి, అర్బన్ యూనిట్ అధ్యక్షకార్యదర్శులు జాకీర్ హుస్సేన్, మారుతి, ఎస్సారెస్పీ యూనిట్ అధ్యక్షులు ప్రవీన్ రాజ్, సర్వే యూనిట్ జిల్లా కార్యదర్శి సతీశ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రకాశ్, గురు చరణ్,స్వామి, ముఖ్య సలహాదారులు వనమాల సుధాకర్, ఉద్యోగులు పాల్గొన్నారు.

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# దళితుల అభ్యున్నతికి కృషిచేసిన మహనీయుడు




తొలి అడుగు నిజామాబాద్ ప్రతినిధి: దళితుల అభ్యున్నతికి నిరంతరం కృషిచేసి సమాజంలోని అంటరానితనం అసమానతలు రూపుమాపుటకు ఎంతో తోడ్పడిన ఘనత డా. బి.ఆర్. అంబేద్కర్ కు దక్కుతుందని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య అన్నారు. నగరంలోని పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సోమవారం పోలీస్ శాఖ ఆద్వర్యంలో డా. బి.ఆర్. అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా డా.బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి కమిషనర్ పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ డా. బి.ఆర్. అంబేద్కర్ సామాన్య నిరుపేద కుటుంబంలో జన్మించినప్పటికి తన అపార మేధాశక్తులతో సమాజంలోని రుగ్మతలను దూరం చేసేందుకు పాటుపడిన మహనీయుడని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ దేశానికి అందించిన సేవలు మరువరానివని తెలిపారు. ప్రపంచ దేశాలలోనే కీర్తించబడే అతి పెద్ద భారత రాజ్యాంగాన్ని రచించి ప్రజాస్వామ్య విలువలను పెంపొందించి,దళితులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాల గురించి విస్తరంగా ప్రచారంచేసి వాటిని సద్వినియోగపరిచే విధంగా ప్రతిఒక్కరు కృషి చేయాలని అన్నారు. డా.బి.ఆర్. అంబేద్కర్ అందించిన ఫలాలతో నేడు అణగారిన వర్గాలు రిజర్వేషన్ సౌకర్యాలు పొందుతూ సమాజంలోని ఇతర వర్గాలతో సమానంగా అభివృద్ధి చెందెందుకు ఎంతో కృషిచేసిందని అన్నారు. డా. బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఆధారంగానే ప్రస్తుతం దేశంలోచట్టాలు సమర్ధవంతంగా అమలు అవుతున్నాయని పేర్కొన్నారు. ప్రతిఒక్కరు డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేయాలని,అగ్ర వర్ణల దాడులకు గురైన బాదితులకు సత్వరన్యాయం అందించేందుకు "పోలీస్ శాఖ" నిరంతరం చిత్త శుద్ధితో కృషి చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా అదనపు డీసీపీ ( స్పెషల్ బ్రాంచ్ ) శ్రీనివాస్ రావ్ ,నిజామాబాదు ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం,ఆఫీస్ సూపరింటెండెంటులు శంకర్,బషీర్,వనజ రాణి,రిజర్వు ఇన్స్పెక్టర్స్ శేఖర్ బాబు ( ఎంటీఓ),శ్రీనివాస్ (అడ్మిన్),తిరుపతి (వెల్ఫేర్) ,సతీష్ (హోమ్ గార్డ్స్),ఐ.టి కోర్ సిబ్బంది, సి.సి.ఆర్.బి సిబ్బంది,పోలీస్ కంట్రోల్ రూమ్ సిబ్బంది,సెంట్రల్ కాంప్లెంటు సెల్ సిబ్బంది,స్పెషల్ పార్టీ సిబ్బంది,హోమ్ గార్డ్సు సిబ్బంది పాల్గొన్నారు.

# దిగ్విజయంగా ముగిసిన రాజ్యాంగ పరిరక్షణ యాత్ర



తొలి అడుగు, చిన్నకోదూరు, ఏప్రిల్ 14 : జై భీమ్ జై బాపు జై సంవిధాన్ అనే నినాదం తో ప్రారంభమైన రాజ్యంగా పరిరక్షణ యాత్ర చిన్నకోదూరు మండల పరిధిలోని వివిధ గ్రామల్లో మండల పార్టీ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో పాద యాత్ర చేయడం జరిగింది ఈ సందర్బంగా ఈ రోజు అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని మండలకేంద్రం లోని అంబేద్కర్ విగ్రహానికి మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు అంతేకాకుండా వారు మాట్లాడుతూ పార్లమెంట్ లో బీజేపీ ఎంపీ అమిత్ షా రాజ్యాంగాన్ని, రాజ్యంగా నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారిని అవమాణించిన బీజేపీ పార్టీని దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రల్లో, ప్రతి గ్రామంలో బీజేపీ పార్టీ ఆవలంబిస్తున్న రాజ్యాంగ వ్యతిరేక నిర్ణయాలను ప్రతి పౌరుడికి తెలియపరచి బీజేపీ పార్టీని గ్రామస్థాయిలోనే బొందపెట్టాలని పిలుపునిచ్చిన ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున కార్గే గారు రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ గార్ల ఆదేశాల మేరకు గత 13 రోజులు గా చిన్నకోదూరు మండల పరిధిలోని 25 గ్రామపంచాయతీలు 4 ఆమ్లెట్ గ్రామాలు దాదాపు 30 గ్రామాల్లో రాజ్యాంగా పరిరక్షణ పాద యాత్ర ను దిగ్విజయంగా ముగించారు ఈ కార్యక్రమం లో మండల ఉప అధ్యక్షులు సంధబోయిన పర్శరాం, %ంష% సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్, ఫిషర్మెన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకట్, యూత్ కాంగ్రెస్ మండల మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్, వికలాంగుల విభాగం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సింగిరాల రాజు, కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి పాకాల భూపతి రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల ఉప అధ్యక్షులు ఉడుత ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు ఉడుత జయంత్, సీనియర్ నాయకులు నముండ్ల వినోద్, మిట్టపల్లి కనకరాజ్, నాయకులు కొమ్ము ఎల్లయ్య,కొమ్ము రాజు, రాజా వర్ధన్ రెడ్డి, ఎల్లారెడ్డి, దత్తు, మీసం రాకేష్,కోలన్ గణేష్, గుడిమల్ల మల్లేశం, మహమ్మద్ సలీం, ప్రభాకర్,, కనకయ్య, హరిబాబు, నక్కరాజు, దేవరాయ చంద్రశేఖర్, బర్ల స్వామి, మంద శ్రీకాంత్, అనిల్ తదితరులు పాల్గొన్నారు

# భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు.



తొలిఅడుగు, గజ్వేల్, ఏప్రిల్ 14 : భారత రాజ్యాంగ నిర్మాత, దేశ భాగ్య విధాత, భారతరత్న, ప్రజల్లో సమతను, మమతను కాంక్షించి బడుగు బలహీనులకు రాజ్యాంగమై రక్షణనిచ్చిన దేశప్రజల ఆశాజ్యోతి. నీకోసం జీవిస్తే నీలోనే నిలిచిపోతావ్ అదే జనం కోసం జీవిస్తే జనంలో నిలిచిపోతావు అంటూ జాతిని చైతన్యపరిచిన భరతమాత ముద్దుబిడ్డ, ప్రపంచ మేధావి, అణగారిన వర్గాల్లో వేగుచుక్క, భారత రాజ్యాంగ రచయిత డా. బాబా సాహెబ్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి గజ్వేల్ పట్టణ కేంద్రంలో గల పార్టీ కార్యాలయం వద్ద జయంతి వేడుకలు నిర్వహించి అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పార్టీ కార్యాలయం నుండి ర్యాలీగా వచ్చి పూలమాల వేసి నివాళులర్పించిన గజ్వేల్ బిజెపి నాయకులు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ నియోజకవర్గ నాయకులు బండారు మహేష్ గారు జిల్లా నాయకులు పెండ్యాల శ్రీనివాస్ ఆలేటి సుమతి దేవేందర్ ఐల మహేందర్ బారు అరవిందు మర్కంటి ఏగొండ పంజాల కుమార్ గౌడ్ లక్ష్మారెడ్డి ఆనంద సాయి గౌడ్ గడ్డమీద ప్రశాంతు రమేష్ మహిళా నాయకులు మంతూరి మమత మంతూరి సరిత భక్తమాల రెక్సీ గౌడ్ సూర్యారావు మధు శరత్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు...

# డంపింగ్ యార్డు పొగతో స్థానికులకు తీవ్ర అస్వస్థత



తొలి అడుగు నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 14 : డంపింగ్ యార్డ్ లో విపరీతమైన పొగ మంటలు రావడంతో అదివారం రాత్రి 9 గంటలకు స్థానిక ప్రజలు ఉక్కిరిబిక్కిరి అయ్యారు. నగరంలోని 10 వ డివిజన్ లోని 300 క్వార్టర్స్ బీడి వర్కర్స్ కాలనీలో పొగతో ప్రజలు తీవ్ర ఇబ్బంధులు ఎదుర్కున్నారు. సిపిఎం నగర కార్యదర్శి బేజుగం సుజాత అక్కడి ప్రజల వద్దకు వెళ్లి పరిశీలించగా దాదాపు 9 గంటల నుంచి 1 30 గంటల వరకు ప్రజలతోనే ఉండి ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు గుర్తించారు. అక్కడ ఉన్న వృద్ధులు చిన్నపిల్లలు శ్వాస ఇబ్బంది సమస్యలతో బాధపడ్డారు అలాగే రాత్రి 1 30 గంటల వరకు ఇంట్లో పడుకోలేక బయట కూర్చోలేక అవస్థలకు గురై దాదాపు పది మంది వరకు గవర్నమెంట్ హాస్పిటల్ లో చేరారు. ఈ సందర్భంగా సోమవారం ఉదయం వారిని పరార్శించిన సిపిఎం నగర కార్యదర్శి సుజాత మాట్లాడుతూ ఈ నెల లో డంపింగ్ యార్డులో అగ్ని ప్రమాదం జరుగడంతో 6న నిజామబాద్ మున్సిపల్ కమిషనర్ వచ్చి 15 రోజుల్లో ఈ పొగ సమస్య నుంచి మీరు బయట పడే విధంగా మా వంతుగా ప్రయత్నం చేస్తాము మీకు రక్షణ కల్పిస్తారు అని హామి ఇచ్చారన్నారు. కానీ ఈ ఆదివారం విపరీతమైన మంటలు చెలరేగి పొగ రావడంతో అక్కడ ప్రజలు ఆస్పత్రి పాలు అవుతున్నా పట్టించుకోలేదన్నారు. కాబట్టి మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించాలి అక్కడ ఉన్న సమస్యను పరిష్కరించాలని కోరారు. లేదంటే పెద్ద ఎత్తున మున్సిపల్ ఆఫీస్ ని స్థానికులతో ముట్టడిస్తామని హెచ్చరించారు ఈ . కార్యక్రమంలో బస్తివాసులు లావణ్య, కవిత, జ్యోతి, భూలక్ష్మి , సోనీ ,లక్ష్మీ. మనమ్మ, రూప , లక్ష్మి, విజయ, గంగాధర్, శ్రీధర్, కళ్యాణ్, సంతోష్, యోగి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# డా. బి.ఆర్.అంబేద్కర్ గారి 134వ జయంతి వేడుకల్లో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడి



తొలి అడుగు దినపత్రిక, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఏప్రిల్ 15 : రావులపాలెం. అంటరానితనం,వివక్షలపై అలుపెరుగని పోరాటం చేసి,అస్తిత్వ ఉద్యమాలకు దశ దిశలను చూపిన స్ఫూర్తి ప్రదాత,భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా.బి.ఆర్. అంబేద్కర్ గారి 134 వ జయంతి సందర్భంగా రావులపాలెం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అక్కడి నుంచి కొత్తపేట మండలం బండారుపేట గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బండారి పేట గ్రామంలో చదువుకుంటున్న విద్యార్థులకు ,చిన్నారులకు పుస్తకాలు మరియు చాక్లెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు , కార్యకర్తలు, చిర్ల అభిమానులు పాల్గొన్నారు.

# కమ్మిరెడ్డిపాలెంలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే సత్యానందరావు



తొలి అడుగు దినపత్రిక, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఏప్రిల్ 14 : రావులపాలెం కొత్తపేట గ్రామం కమ్మిరెడ్డిపాలెంలో డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ 134 వ జయంతిని పురస్కరించుకుని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పూలమాలల వేసి నివాళులు అర్పించారు. అలాగే రావులపాలెం కొనాల అంబేద్కర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చేసిన సేవలను ఎమ్మెల్యే కొనియాడారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాలలో అంబేద్కర్ జయంతి వేడుకలు

తొలి అడుగు నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 14 : నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సోమవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల సూపరింటెండెంట్ పెద్దోళ్ళ నాగరాజు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రపంచ మేధావి డాక్టర్ అంబేద్కర్ ను యువత ఆదర్శంగా తీసుకోవాలని, వ్యక్తి జీవితాన్ని మార్చేది చదువు ఒక్కటే అని అందుకోసం ప్రతి ఒక్కరు ఉన్నత చదువులు చదుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

తొలిఅడుగు, ధర్మపురి ప్రతినిధి, ఏప్రిల్ 14 : రాజక్కపల్లి ఆదిత్య యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు అనంతరం అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,యువకులు పాల్గొన్నారు.



# నేడు పెనికేరు గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు..!

**– భారీ గజమాలతో అనేక రకాలైన పూలతో బాబాసాహెబ్ అంబేద్కర్ కు ఘన నివాళులు అర్పించిన పెనికేరు హరిజన గ్రామ సభ్యులు.**



తొలి అడుగు దినపత్రిక బీ పెనికేరు బిడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఏప్రిల్ 14 : నవయుగ రూపకర్త , రాజ్యాంగబి నిర్మాత, రాజ్యాంగ రచయిత, డాక్టర్ సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు పెనికేరు హరిజన గ్రామంలో ఎంతో వైభవంగా నిర్వహించారు.బిఅంబేద్కర్ ఒక కులానికి, ఒక మతానికి, ఒక ప్రాంతానికి చెందినవాడు కాదు అంబేద్కర్ యావత్ ప్రపంచంలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరికీ చెందినవాడని ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కమిటీ సభ్యులు మాట్లాడారు.బిఅనంతరం హరిజన అంబేద్కర్ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో గ్రామంలో పెద్ద ఎత్తున అన్నసంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.బిఈ కార్యక్రమంలో పెనికేరు బివైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ జుత్తుగా శ్రీనివాస్, వైఎస్ఆర్ కాంగ్రెస్ బిపార్టీ యువ నాయకులు కొడమంచిలి హరీష్, అంబేద్కర్ హరిజన కాలనీ కమిటీ సభ్యులు, యువకులు, మహిళలు తదితరులు పెద్ద ఎత్తులో పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి



తొలిఅడుగు, ధర్మపురి ప్రతినిధి :- ఏప్రిల్ 14 : ధర్మపురి పట్టణంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొదట అంబేద్కర్ విగ్రహనికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారులి అనంతరం విప్ గారు మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 134వ జయంతి వేడుకల్లో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందని,భారత రాజ్యంగ నిర్మాత, న్యాయవాది,ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత,సంఘ సంస్కర్త,అధ్యాపకుడు,అంటరానితనం,కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేసిన వ్యక్తి అంబేద్కర్ గారని,జవహర్ లాల్ నెహ్రూ ప్రధానిగా ఉన్నప్పుడు మొదటి కేంద్ర న్యాయ శాఖ మంత్రిగా అంబేద్కర్ గారు పని చేశారని, డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలకు గాను ఆ మహనీయుడి మరణాంతరం' భారతరత్న ' అవార్డును భారత ప్రభుత్వం ఇవ్వడం జరిగిందనీ,వారు రచించిన రాజ్యాంగం వల్లనే ఈ రోజు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యం అయిందని,ధర్మపురిలో అంబేద్కర్ భవనం కావాలని నా దృష్టికి తీసుకురావడం జరిగిందని,వెంటనే అనువైన స్థలాన్ని చూసి 20 లక్షల రూపాయలతో అంబేద్కర్ భవనాన్ని నిర్మిస్తామని,అందులోనే ఒక లైబ్రరీనీ కూడా ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కమిటీ సభ్యులు,దళిత సంఘాల నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో అంబెడ్కర్ జయంతి ...


**– మోడీజీ హాయంలోనే అంబెడ్కర్ కు అరుదైన గౌరవం..**
**– బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మద్రిపెల్లి సత్యమ్..**



తొలిఅడుగు, ధర్మపురి ప్రతినిధి:- ఏప్రిల్ 14 : పెగడపెల్లి: పెగడపెల్లి మండల కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో అంబెడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.అంబెడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మద్రిపెల్లి సత్యమ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబెడ్కర్ గొప్ప జాతీయవాది అని నెహ్రు ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో భారత రాజ్యాంగంలో 370 ఆర్టికల్ మరియు లౌకికవాదం అనే అంశాలను పొందుపరచాలని కోరినప్పుడు అది జాతీయ సమైక్యతకు భంగం కలిగిస్తుందని ముందే ఉహించి తిరస్కరించిన గొప్ప జాతీయవాదని అన్నారు. కానీ కొంతమంది లౌకికవాదం ముసుగులో అంబేద్కర్ గారిని అవమానిస్తున్నారని అన్నారు.అంబెడ్కర్ అప్పటి ప్రధాని నెహ్రుతో విభేదించడం వల్లనే 1952 లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో నెహ్రు అంబెడ్కర్ గారికి కాంగెస్ టికెట్ ఇవ్వకుండా తన ఇంట్లో పని మనిషిని పోటీకి దింపి వ్యతిరేక ప్రచారం చేసి అంబెడ్కర్ ను ఒడిస్తే అంబెడ్కర్ లాంటి మేధావులు చట్టసభల్లో అవసరం అని భావించిన డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జనసంఘ్ మద్దతుతో రాజ్యసభకు పంపించింది అన్నారు.గత ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చాలంటూ అంబెడ్కర్ ను అవమానించారని అన్నారు.అందుకే కాంగ్రెస్ బిఆరెస్ పార్టీలకు అంబెడ్కర్ గురించి మాట్లాడే నైతికహక్కు లేదన్నారు.2014 సంవత్సరంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాతనే అంబెడ్కర్ గారి చిత్రపటాన్ని పార్లమెంటు సెంట్రల్ హాల్ లో ఆవిష్కరించారని వారు పుట్టిన చదివిన మరణించిన తదితర అయిదు ప్రదేశాలను పంచతీర్థాలుగా అభివృద్ధి పరిచి పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్ది అరుదైన గౌరవం ఇచ్చారని అన్నారు.అంతేకాకుండా అంబెడ్కర్ జయంతిని ప్రపంచ విజ్ఞాన దినోత్సవంగా ఐక్యరాజ్యసమితి చేత ఆమోదింపజేసిన ఘనత మోడీగారిదేనని అన్నారు. అంబెడ్కర్ ఆశయాలను తూ.చ తప్పకుండా పాటిస్తూ రాజ్యాంగ బద్ధమైన పరిపాలనా అందిస్తున్నారని అందుకే రాజ్యాంగానికి లోబడి 370 ఆర్టికల్ ట్రిపుల్ తలాక్ లాంటివి నిషేధించి పెద్దనోట్లు రద్దుచేసి తీవ్రవాదాన్ని మట్టు బెట్టారని అన్నారు.1949 నవంబర్ 26న భారత పార్లమెంట్ చేత ఆమోదించబడి 1950 జనవరి 26 రోజున భారత రాజ్యాంగం అమలులోకి వచ్చింది కాబట్టి నవంబర్ 26రోజును భారత జాతీయ రాజ్యాంగ దినోత్సవంగా 2015లో బీజేపీ ప్రభుత్వం పరిగణలోకి తీసుకొని అంబేద్కర్ గారికి అరుదైన గౌరవం ఇచ్చిందన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం ఏర్పాటైనా తెలంగాణ రాష్ట్రంలో గత ముఖ్యమంత్రి ఏనాడు అంబేద్కర్ గారి చిత్రపటానికి కనీసం దండవేసి దండం పెట్టిన పాపానా పోలేదన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ముస్లింల మెప్పు కోసం తెచ్చిన వక్ఫ్ బోర్డు చట్టం అంబెడ్కర్ రాసిన రాజ్యాంగంలో లేదని అందుకే వక్ఫ్ బోర్డు చట్టానికి సవరణ చేశారని అన్నారు.కాంగ్రెస్ పార్టీకి అంబెడ్కర్ అంటే గిట్టదు కాబట్టే 1993లో భారతరత్న ప్రకటించి ఇవ్వకుంటే మోడీజీ ప్రధాని అయ్యాకే భారతరత్న అందజేసి అంబెడ్కర్ గారి గౌరవాన్ని కాపాడరని అన్నారు.అడుగడుగునా అంబెడ్కర్ గారిని అవమానించిన కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని అత్యధికసార్లు సవరించి జై భీమ్ జై సంవిధాన్ అంటూ కొత్త నాటకానికి తెరదీస్తూ ప్రజలను తప్పుదారి పట్టిస్తోందని దుయ్యబట్టారు. ఈకార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు పల్లె మోహన్ రెడ్డి మండల నాయకులు తోడేటి గట్టయ్య, తడగొండ శ్రీనివాస్, పెద్ది బీరయ్య,గనంతుల పరశురామ్, కడారి జనార్దన్, సునీల్ తదితరులు పాల్గొన్నారు..

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు

తొలిఅడుగు, ధర్మపురి ప్రతినిధి :- ఏప్రిల్ 14 : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు పెగడపల్లి మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహనికి పూలమాలవేసి నివాళు లర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.




# భారతరత్న డా.బి.ఆర్. అంబేడ్కర్ ఆశయాలను.. కొనసాగిద్దాం..

**– షాద్ నగర్ మున్సిపల్ మాజీ చైర్మన్ కొందూటి నరేందర్..**
**– షాద్ నగర్ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా డా. బీ.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు..**




తొలి అడుగు న్యూస్ – షాద్ నగర్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సంస్కరణలకు ఆద్యుడని షాద్ నగర్ మున్సిపల్ మాజీ చైర్మన్ కొందూటి నరేందర్ కొనియాడారు. సోమవారం135వ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ బడుగు బలహీనవర్గాలు దళితుల సంక్షేమం కోసం పోరాడిన యోధుడని పేర్కొన్నారు. ఆయనలోని నాయకత్వ లక్షణాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. షాద్ నగర్ ముఖ్య కూడలి మరియు ఫరూఖ్ నగర్ అంబేద్కర్ విగ్రహాలకు మాజీ మార్కెట్ చైర్మన్ వంకాయల నారాయణ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్, ఎమ్మె సత్యనారాయణ,కొత్తూరు మున్సిపల్ చైర్మన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్, వెంకట్ రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు కానుగు అంతయ్య,జిటి శ్రీనివాస్,మాజీ కో ఆప్షన్ సభ్యులు ఒగ్గు కిషోర్,మాజీ ఎంపిటిసి రామకృష్ణ, బిఆర్ఎస్ నాయకులు పిల్లి శేఖర్,లక్ష్మణ్ నాయక్,చీపిరి రవి యాదవ్,అహ్మద్ ఏజాజ్ అడ్డు,యాదగిరి చిన్న, సుధీర్, రాఘవేందర్, లంకాల రాఘవేందర్, గుండు అశోక్, శ్రీశైలం, మహిమూద్, సాదిక్,గుట్కు పాండు,శీలం శ్రీకాంత్, భువనేశ్, కటిక బళ్ళు, చెరుకు శివ, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు..

# కమలాపూర్ మండల కేంద్రంలో డా.బి.ఆర్ అంబెద్కర్ జయంతి ఉత్సవాలలో పాల్గొన్న బీజేపీ ఈటల రాజేందర్


**– రాజ్యాంగ విలువలను కాపాడటమే అంబేద్కర్ కు మనమిచ్చే నిజమైన నివాళి. ఎంపీ ఈటల రాజేందర్**



తొలిఅడుగు, హుజురాబాద్, ఏప్రిల్ 14 : రాజ్యాంగ విలువలను కాపాడటమే మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కు మనమిచ్చే నిజమైన నివాళి అని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. కమలాపూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన వేడుకలలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాట వీరుడిగా,రాజ్యాంగ నిర్మాతగా,భారతదేశానికి తొలి న్యాయశాఖ మంత్రిగా పనిచేసిన అంబేద్కర్ సేవలు మరువలేనివని కొనియాడారు.బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి కోసం,ఆత్మగౌరవం కోసం పోరాడిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు.కుల వ్యవస్థ,అస్పృశ్యత నిర్మూలన పోరాడిన మహనీయుడనికి ఘన నివాళులు అర్పించడం అంటే ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమన్నారు.గత అయిదేళ్లలో దళిత వర్గాలపై దాడులు ఎక్కువ జరిగాయని,ప్రాణాలు కూడా పోయాయిన దళిత బిడ్డలకు ఈ సందర్భంగా వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతున్నానని గుర్తు చేసుకున్నారు.బడుగు బలహీనవర్గాల ఆర్థిక అభివృద్ధి కోసం అంబేద్కర్ రాజ్యాంగంలో ఏ హక్కులనైతే పొందుపరచారో గత అయిదేళ్లలో ఆ హక్కులను కాలరాసారని అన్నారు.ఇ కార్యక్రమంలో కమలాపూర్ మండల బీజేపీ పార్టీ కమలాపూర్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ , రత్నాకర్ , మహంకాళి రమేష్ ,మరియు బీజేపీ పార్టీ నాయకులూ పాల్గొన్నారు .

# చదువు పట్టుదల ఉంటే, పేదోడైన ప్రపంచమేదావి కాగలడని నిరూపించిన అంబేద్కర్..

- ఆయన ఆశయాలకు అనుగుణంగా రాజ్యాంగబద్ధంగా సుపరిపాలన అందిస్తున్నది ప్రధాని మోదీ..
- బడుగు బలహీనర్గాల ఆశాజ్యోతి భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్..
- అందే బాబయ్య బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు. యెంకనోళ్ళ వెంకటేష్ బీజేపీ. ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు..



తొలి అడుగు న్యూస్ – షాద్ నగర్ : భారత రత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135 జయంతి సందర్భంగా షాద్ నగర్ ముఖ్య కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి బీజేపీ పార్టీ పట్టణ అధ్యక్షుడు కోరమోని హరిభూషణ్ ఆధ్వర్యంలో పూల మాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అందే బాబయ్య పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అణగారిన వర్గాల అభివృద్ధికి అలుపెరుగని పోరాటం చేసిన సంఘ సంస్కర్త అంబేద్కర్

నిరుపేద కుటుంబంలో పుట్టిన అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపకర్త అయ్యారు అంటే ఆయన చదువుకున్న చదువే ఎన్ని అవమానాలు ఎదురైనా పట్టుదలతో నా జాతిని మేల్కొల్పాలని స్వేచ్ఛా సమానత్వం కోసం ఉద్యమమే చేశారు అంబేద్కర్ భారత రత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సుపరిపాలన అందిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ అంబేద్కర్ కు భారత రత్న ఇచ్చి పార్లమెంట్ సెంట్రల్ హాల్ లో ఆయన విగ్రహం పెట్టి ఆయనను గౌరవించింది బీజేపీ పార్టీ స్వతంత్రం వచ్చిన తరువాత ఈదేశాన్ని పాలించిన గత ప్రభుత్వం అంబేద్కర్ ను అడుగడున అవమనపర్చినారని అన్నారు.. అనంతరం యెంకనోళ్ళ వెంకటేష్ మాట్లాడుతూ పట్టుదల ఉంటే ప్రపంచ మెదవి కాగలడని నిరూపించి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చదువుతో దేనైన సాధించవచ్చని నిరూపించిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ ఆయన ఆశయ సిద్ధాంతాలను అనుగుణంగా పనిచేస్తున్న బీజేపీ స్వేచ్ఛా సమానత్వ కోసం పోరాటం చేసిన గొప్ప సంఘ సంస్కర్త అంబేద్కర్ అంబేద్కర్ ను అంటరాని వారిగా చూసిన ఎన్నో అవమానాలు చేసిన ఈ దేశానికి రాజ్యాంగ రూపకర్త అయ్యారు. ఆయన ఆశయాలను అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి లోబడే ప్రధాని మోదీ ఈ దేశానికి సుపరిపాలన అందిస్తున్నారు. బీజేపీ ప్రభుత్వం నరేంద్రమోదీ అంబేద్కర్ ఐదు స్థలాలను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దారు. అంబేద్కర్ స్మారక చిహ్నాలు మ్యూజియం లు ఏర్పాటు చేసి అంబేద్కర్ చరిత్ర అందరికీ తెలిసేలా చేశారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తుంది ఒక్క బీజేపీ పార్టీనే అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శేరి విష్ణు వర్ధన్ రెడ్డి,మనోహర్ రెడ్డి,వంశి క్రిష్ణ, యెంకనోళ్ళ వెంకటేష్,ప్రశాంత్ ముదిరాజ్,చెట్ల వెంకటేష్, మల్చలం మురళీ, విట్యాల నర్సింహ, గంగాపూరి సురేష్ కుర్మయ్య, శ్రీనివాస్ చారి, ఇస్నాతి శ్రీనివాస్, హరీష్ ముదిరాజ్, రమణ, జంబుల నర్సింహా, రంగన్న గౌడ్, మల్లేష్ ,శ్రీరామ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు..

# అంబేద్కర్ అందరివాడు ఆయన ఆశయాలను కొనసాగిద్దాం.

- భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా నాయకులు నరేందర్ రెడ్డి..

తొలి అడుగు న్యూస్ – షాద్ నగర్ : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా కర్రెడ్ల నరేందర్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని అందరూ గౌరవిస్తారని ఆరాధిస్తారని పేర్కొన్నారు.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దళితులకు ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకురావడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను ప్రతి గడపగడపకు తీసుకెళ్లాలని సూచించారు, అదేవిధంగా కేశంపేట్ మండల మాల మహానాడు మండల ప్రెసిడెంట్ గా బర్కం మైపాల్ నియమితులైన సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి అంబేద్కర్ ఆశయాలను ముందుకు కొనసాగించాలని ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు సాగాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంజయ్య, రాజు, యాదయ్య ప్రభాకర్ రెడ్డి,సాజిత్, అంజయ్య,అనిల్, శేఖర్ , తదితరులు పాల్గొన్నారు..



# స్ఫూర్తికి మారుపేరు అంబేద్కర్ - అకినేపల్లి ఆకాష్



తొలిఅడుగు, హుజురాబాద్, ఏప్రిల్ 14 : ఈరోజు భారత రాజ్యంగా పితామహుడు %ణతీ దీ.=% అంబేద్కర్ గారి 134 వ జయంతిని పురస్కరించుకొని హుజురాబాద్ చెల్పూర్ గ్రామంలో లోని అంబేద్కర్ బస్టాండ్ వద్ద గరుడ యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రనికి పూలమాల వేసి నివాళు లార్పించడం జరిగింది,ఈ సందర్భంగా వారు , ఆకాశ్ అకినపల్లి మాట్లాడుతూ పేద దళిత బడుగు బలహీన వర్గాలకు సమాజంలో ఒక సమూచిత స్థానం కల్పించి ఈరోజున అన్ని రంగాల్లో గుర్తింపు పొద్దుతున్నాం అంటే అది మా మహనీయుడు అంబేద్కర్ రాజంగ బద్దంగా మాకు కల్పించిన హక్కు అలాంటి గొప్ప వ్యక్తిని స్మరించుకోవడం మాకు చాలా ఆనందంగ ఉంది రానున్న రోజుల్లో దళితులపై జరుగుతున్న దాడులను మరియు రాజ్యాంగ బద్దంగా దళితులకు రావసిన హక్కుల కోసం అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం కలిసి కట్టుగా పోరాటం చేస్తే ముందుకు సాగుతాం అని తెలిపారు ఈ కార్యక్రమంలో దళితబంధు సాధన సమితి హుజురాబాద్ హుజురాబాద్ మండల ఇంచార్జి, ఆకాశ్ అకినపల్లి, అరవింద్ , కిరణ్ , ఆవులు రాహుల్ , తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి..

- ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెంట నోళ్ళ నరసింహ మాదిగ.

తొలి అడుగు న్యూస్ – షాద్ నగర్ : 134 డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని షాద్ నగర్ చౌరస్తాలో ఉన్నటువంటి అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘన నివాళి అర్పించడం జరిగింది.. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ళ నరసింహ మాదిగ మాట్లాడుతూ ఈ దేశం ఇచ్చిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్, ఆయన ఆలోచనలు ఆయన పేర్కొన్న రాజ్యాంగం విలువలు ఈ దేశంలో పుట్టిన ప్రతి వ్యక్తి కి హక్కులను కల్పించారు. అంటరానితనం అవమానాలు నుండి దళితుల మరియు బలహీన వర్గాల ప్రజల విముక్తి కోసం అంబేద్కర్ చేసిన అపారమైన త్యాగం ప్రతి వ్యక్తి గుర్తు పెట్టుకోవాల్సిన బాధ్యత అందరిది. ఆయన నేర్పిన ఆత్మగౌరవం రాజ్యాంగ హక్కులు నూతన ప్రజాస్వామ్యానికి మార్గం వేసింది. కాని అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకెళ్ళే క్రమంలో ప్రధానంగా రెండు నిర్మాణాత్మక పొరపాట్లు చారిత్రాత్మకంగా జరిగాయి. అందులో ఒకటి ఆయన్ని కేవలం దళితులకు మాత్రమే పరిమతం చేయడం, రెండవది ఆయన్ని రిజర్వేషన్లకు పరిమితం చేయడం ఇవి రెండు కూడా దళితుల చేత అసంకల్పితంగా రెండవది సంకల్పితంగా ఆదిపత్య భావజాలం ద్వారా చేసింది. ఆయన చేసిన కృషి దళిత కులాలకు



మాత్రమే కాదు సంపూర్ణ భారత దేశ ఉన్నతి కోసం పరితపించాడు. పీడనకు గురైన ఏ వర్గాలకైన, ఏ కుల సమూహంలోని వారికైనా లింగ వయో, వర్గ భేదం లేకుండా ఈరోజు అందరికి న్యాయం దక్కే అధికారాలు, హక్కులు ఉన్నాయి అంటే అది కేవలం అంబేద్కర్ పోరాటం ద్వారా సాధించిన ఫలాలు అని మనమంతా అంగీకరించాల్సిందే. ఆయన ప్రతిపాదించి ఒక హక్కుగా కల్పించిన స్వేచ్ఛా సమానత్వం సౌభ్రాతుత్వం, సామాజిక న్యాయం అనే మానవీయ విలువలు పాటించాల్సిన బాధ్యత అందరిదీ. ఆయన ప్రతిపాదించిన విలువలను ముందుకు తీసుకువెళ్లడమే మనం ఆయనకు ఇచ్చే అసలైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లేపల్లి బాలరాజు నాగభూషణ్, గూడెం ప్రవీణ్ సురేష్ యాదయ్య వెంకటేష్ లింగారం లక్ష్మణ్ లింగం శ్రీను, వేణు శేఖర్ రాజేందర్ దశరథ్, మురళి,అరవింద్,గౌరీ శంకర్, హర్షవర్ధన్ శివకుమార్ రమేష్ శేఖర్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు..

# 6వ టౌన్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్

తొలి అడుగు నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 14 :సైబర్ మోసగాళ్ల చేతుల్లో ప్రజలు మోసపోకుండా అప్రమత్తం చేయాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సూచించారు. నగరంలోని ఆరో టౌన్ ను సోమవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పోలీస్ స్టేషన్ మొత్తం కలియతిరిగి పోలీస్ స్టేషన్ పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు. రిసిప్షన్ సెంటర్ పనితీరును , కంప్యూటర్ సిబ్బంది పనితీరును క్షుణ్ణంగా అడిగి తెలుసుకు న్నారు. 5%వా% విధానం అమలు చేస్తున్నారా లేదా అడిగి తెలుసుకున్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవల్సిన జాగ్రత్తలు సూచించారు. ప్రధానంగా ఎక్కువ ప్రమాదాలు ద్విచక్ర వాహనాదారులకు జరుగుతున్నందున, తప్పనిసరి హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని సూచించారు. గంజాయి నిర్మూలనకు అధికారులకు ఆదేశాలు జారీచేయడం జరిగిందని, ఎవరయిన గంజాయికి బానిస అవుతే వారికి కౌన్సిలింగ్ చేయాలని తెలిపారు. దాని నిర్మూలనకు పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. గెమింగ్ అప్ ల పట్ల ప్రజలు మోసపోకుండా ఎప్పటికప్పుడు వారికీ అవగాహనా కార్యక్రమాలు నిర్వహి%శీ%చాలని అన్నారు. ఆయన వెంట సౌత్ రూరల్ సీఐ ఎన్.సురేష్ కుమార్, 6వ టౌన్ ఎస్ఐ కె. వెంకట్ రావ్, సిబ్బంది పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు..

తొలి అడుగు న్యూస్ – షాద్ నగర్ : భారతదేశ గొప్ప సామాజిక సంస్కర్త, రాజనీతజ్ఞుడు, ఆర్థిక వేత, భారత రాజ్యాంగ నిర్మాత, స్వతంత్ర భారతదేశపు తొలి చట్ట మంత్రి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, ఆయన జీవన విధానం నేటితరం నాయకులకు ఆదర్శనీయమని మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్ అన్నారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతినీ పురస్కరించుకొని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎక్లాస్ ఖాన్ పేట గ్రామంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు. మధ్యప్రదేశ్ లోని మౌ అనే గ్రామంలో సాధారణ కుటుంబంలో జన్మించిన ఆయన కొలంబియా విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యను అభ్యసించి దేశ రాజ్యాంగాన్ని లిఖించే స్థాయికి ఎదిగారని చెప్పారు. శిక్షణ పొందండి– సంఘటితం కండి, మనమందరం సమానమే– సమాన హక్కులు ఉండాలి అనే నినాదాలతో దళిత బహుజన జాతిని జాగృతం చేసి, అన్ని రంగాలలో రాణించే విధంగా చైతన్య పరిచ్చారని అభిప్రాయపడ్డారు. ఆయన రచించిన రాజ్యాంగమే దేశానికి దిక్సూచి అయిందని, రాజ్యాంగ ఫలాలను దళిత బహుజనులు అనుభవించినప్పుడే ఆయన ఆశయ సాధనకు నిజమైన



ఫలితం దక్కుతుందని అన్నారు. ఆయన అనుసరించిన విధానం, ఎదిగిన తీరు మనందరికీ ఆదర్శనీయమని, అన్ని వర్గాల ప్రజలు ఆయన సూచించిన మార్గంలో పయనించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## అంగరంగ వైభవంగా అపరా భద్రాద్రి శ్రీ సీతారామచంద్రస్వామి వారి చంద్ర రథోత్సవం

- స్వామి వారి చంద్ర రథోత్సవం ని లక్షలాదిగా తరలివచ్చిన భక్తులు
- భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించామన్న ఆలయ కమిటీ చైర్మెన్ రామా రావు
- ఎండా వేడి తీవ్రతతో భక్తులకు ఇబ్బందులు

తొలిఅడుగు, హుజురాబాద్, ఏప్రిల్ 14 : కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో అపార భద్రాద్రిగా పేరు గాంచిన సీతారామచంద్రస్వామి దేవస్థానం లో నేడు చంద్ర రథోత్సవం లక్షలాది భక్తుల నడుమ అంగరంగ వైభవంగా జరిగింది . శ్రీ సీతారామచంద్రస్వామి వార్ బ్రహ్మోత్సవాలు లో భాగంగా పదోవ రోజు చంద్ర రథోత్సవం నిర్వహిస్తారు ఈ రథోత్సవం లో లక్షలాది భక్తులు స్వామివార్లను రథం పై దర్శించుకుని ఆలయ మాఢవీధుల్లో రథాన్ని తిప్పుతూ స్వామి వారి సేవలో పాల్గొనేందుకు భక్తులు పోటీపడుతూ ఒక్కరిని ఒక్కరు నెట్టుకుంటూ స్వామివారి రథోత్సవం లో పాల్గొంటారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ చెర్మెన్ రామారావు మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కల్గకుండా అన్ని ఏర్పాట్లను చేశామని ఎండలో బారులు తీరిన భక్తులకు కూడా మంచినీరు అదేవిధంగా కళ్ళు కలకుండా ట్యాంకర్లతో నీళ్లను పోస్తూ అన్ని విధాలుగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కల్గకుండా పర్యవేక్షున్నామని మాకు పోలీస్ శాఖ , అగ్ని మాపక , ఆరోగ్యశాఖ , ప్రముఖులు అందరి ఆధ్వర్యంలో పూర్తి పండగ వాతావరణంలో బ్రహ్మోత్సవాలు నిర్వహణ జరుగుతుంది అని తెలిపారు .

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కరీంనగర్ జిల్లా లోనే సుప్రసిద్ధ మైన అపార భద్రాద్రి గా విరాజిల్లుతున్న సీతారామచంద్రస్వామి వార్ల జాతరకు రవాణా మరియు ట్రాఫిక్ అంతరాయం పార్కింగ్ వాళ్ళ ఇబ్బంది పడుతున్నామని తీవ్రమైన ఎండలో దార్శనికి గంటల వ్యవధి సమయం పడుతుందని బ్రహ్మోత్సవాలు ఏర్పాట్లపై నిరాశను కల్పిస్తుంది అని ఉహించినన్ని ఏర్పాట్లు జరగలేదని భక్తులు పేర్కొన్నారు .




ఆలయ చరిత్ర : ఇల్లందకుంట సీతారామచంద్రస్వామి ఆలయ చరిత్ర రామాయణంతో ముడిపడి ఉన్నట్లు పూర్వికులు చెబుతుంటారు. త్రేతా యుగంలో సీతారాములు, లక్ష్మణుడు అరణ్యవాసం చేస్తూ ఇల్లందకుంట ప్రాంతానికి వచ్చి సేదతీరుతున్న సమయంలో ఆయన తండ్రి దశరథుడు మృతి చెందిన విషయం తెలిసింది. దీంతో రాముడు ఈ ప్రాంతంలోని ఇల్లంద వృక్షానికి సంబంధించిన ఇల్లంద పలుకలతో తన తండ్రికి శ్రాద్ధకర్మలు జరిపించారని ఇక్కడి పెద్దలు చెబుతుంటారు. రాముడు ఇల్లంద పలుకలతో శ్రాద్ధకర్మలు జరిపించడంతో ఈ ప్రాంతానికి ఇల్లందకుంట అని పేరు వచ్చింది. ఇల్లందకుంట ఆలయంలో రాముడిని పుట్టు దేవుడిగా అభివర్ణిస్తారు. ఏ ఆలయంలోనైనా దేవుడి ఉత్సవమూర్తులను ప్రతిష్ఠిస్తారు. ఈ ఆలయంలో రాములవారు వెలిశారని ప్రతీతి.

ఉత్సవమూర్తులకు పుట్టు మచ్చలు ఉండడం ఇక్కడి ప్రత్యేకత. శ్రీరామ నవమి సందర్భంగా లక్షలాది మంది భక్తులు ఇక్కడికి తరలివచ్చి స్వామివారిని దర్శనం చేసుకుంటారు. రాముడే అరణ్యవాసంలో భాగంగా ఇక్కడ 13 రోజులు సేద తీరారు. ఆ సమయంలో పరిసర గ్రామాల్లో సంచరించాడని, అందుకే ఆ గ్రామాలకు లక్ష్మాజీపల్లె, శ్రీరాములపల్లె, సీతంపేట, లక్ష్మన్నపల్లె, రామన్నపల్లె, సిరిసేడు అని పేర్లు వచ్చాయని ఇక్కడి పెద్దలు చెబుతుంటారు నేటితో చంద్ర రథోత్సవం ముగియడంతో జాతర మహోత్సవాలకు భక్తులు చాలావరకు తగ్గుతారు కానీ దురా ప్రాంతాల ప్రజలు రాకపోకలతో ఇల్లంతకుంట రాములోరి జాతర దాదాపు ,40 రోజులు జరుగుతుంది ఇల్లంతకుంట దేవస్థానం

తొలిఅడుగు ప్రత్యేక కథనం
హుజురాబాద్ నియోజకవర్గం రిపోర్టర్ ...

## నవభారత వికాసానికి బాటలు వేసిన దార్శనికుడు బాబా సాహెబ్ అంబేద్కర్

- ఇల్లంతకుంట అంబెద్కర్ యూవజన సంఘం



తొలిఅడుగు, హుజురాబాద్, ఏప్రిల్ 14 : భారత రాజ్యాంగ నిర్మాత,దళిత హక్కులకు మార్గదర్శకుడు డా బాబా సాహెబ్ అంబేద్కర్ గారి 134 వ జయంతి సందర్భంగా ఇల్లంతకుంట మండల కేంద్రంలో అంబెద్కర్ చిత్రపటం ట్రాక్టర్ లో పెట్టి మండల పురవీధుల గుండా శోభాయాత్ర ను నిర్వహించారు ఇ సందర్బంగ అంబెద్కర్ యూవజన సంఘం నాయకులూ మాట్లాడుతూ చిన్నతనం నుండే కుల వ్యవస్థను ఎదుర్కొంటూనే ఉన్నత విద్యను అభ్యసించి ఒక ప్రముఖ భారతీయ న్యాయవాదిగా,ఆర్థిక శాస్త్రవేత్తగా,రాజకీయ నేతగా,సంఘ సంస్కర్త గా ఎదిగారని, అంటరానితనం,కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడని,విదేశాలలో విద్యను అభ్యసించి ప్రపంచ దేశాలు ఆశ్చర్యపడేలా అతి పెద్ద ప్రజస్వామ్య భారత రాజ్యాంగ%శీ%ను తన ఆద్వర్యంలో రచించి దిశ నిర్దేశం చేశారని,స్వాతంత్ర్య భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా,బలహీన వర్గాల ఆశాజ్యోతిగా నిలిచి నేటి యువతకు అదర్శంగా నిలిచిన మహానీయుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో . అంబెద్కర్ యూవజన సంఘం గౌరవ అధ్యక్షుడు మారాపెల్లి అశోక్ , అధ్యక్షుడు మారాపెల్లి మహేష్ , కనుమళ్ల రవి , శనిగరపు మధు ,వంశీ ,కుమార్ , ప్రశాంత్,నరేష్ , లబ్బి తదితరులు పాల్గొన్నారు .

## బహుజనులు అధికారంలోకి వచ్చినప్పుడే అంబేద్కర్ నిజమైన ఘన నివాళి..

- అంబేద్కర్ పుట్టినరోజునే ఆయన ఆశయానికి పుట్టిన వేదిక బీఎస్పీ..

తొలి అడుగు న్యూస్ - షాద్ నగర్ : బహుజన్ సమాజ్ పార్టీ షాద్ నగర్ నియోజకవర్గం అంబేద్కర్ 134వ జయంతి కార్యక్రమం నియోజవర్గ అధ్యక్షుడు సొంటె శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బహుజన్ సమాజ్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ దొడ్డి శ్రీనివాస్, నియోజవర్గ ఇంచార్జ్ గుండేటి నర్సింలు హాజరై ప్రసంగించినారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ బీఎస్పీ నేత దొడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ బహుజనులు అధికారంలో కొచ్చినప్పుడే భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతికి ఘనమైన నివాళి అని కొనియాడారు, అంబేద్కర్ పుట్టినరోజున నాడే ఆయన ఆశయం కోసం బీఎస్పీ అనే వేదిక పుట్టిందని, ఈ వేదిక ద్వారా బహుజనులకు నాయకత్వం ఆత్మగౌరవంతో కూడిన అధికారం దళితులకు మత మైనార్టీలకు మహిళలకు రక్షణ, బీసీలకు సమాన ప్రాతినిధ్యం, అందించడానికి ఏర్పడిందన్నారు. అంబేద్కర్ పేరు చెప్పి అగ్రకులాలకు అధికారం కోసం పనిచేసే దళారీ కలుపు మొక్కలను ఏరి పారేయాలి అన్నారు. మతతత్వ శక్తులను నిలవరించాలంటే బీఎస్పీలు అధికారంలోకి వస్తే తప్ప ఈ దేశంలో దళితులకు, మహిళలకు, మైనార్టీలకు, రక్షణ లేదన్నారు.కాంగ్రెస్ బిజెపి పార్టీలు ఒకరి తర్వాత ఒకరి అధికారంలోకి వచ్చి బహుజన్లను మోసం చేస్తున్నాయని రాజ్యాంగాన్ని చేత పట్టుకొని అంబేద్కర్ ఆశయం కోసం పోరాడటానికి అంబేద్కర్ యువజన సంఘాలు అంబేద్కర్ పూలే వాదులు బీసీ సంఘాలు మైనార్టీ సంఘాలు బీఎస్పీ పార్టీతో జతకట్టాలన్నారు. అప్పుడు మాత్రమే బాబాసాహెబ్ అంబేద్కర్ కు నిజమైన ఘన నివాళి అర్పించిన వాళ్ళం అవుతామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షులు మణుగూరు రాంప్రసాద్ గౌడ్, ప్రధాన కార్యదర్శి తుప్పరి కుమార్, నియోజవర్గ సోషల్ మీడియా ఇంచార్జ్ కొండేటి మహేందర్ ఫరూఖ్ నగర్ నగర్ మండల అధ్యక్షుడు శివగల ఆంజనేయులు, షాద్నగర్ మున్సిపాలిటీ అధ్యక్షులు నీరటి రాజు, ఫరూఖ్ నగర్ ఉపాధ్యక్షులు కోస్గి రాజు , సీనియర్ నాయకులు మరియు మాజీ అధ్యక్షులు ఆశీర్వాదం,నర్సింలు, చంద్రయ్య బీఎస్పీ పార్టీ యువ నాయకులు కొండేటి శరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..




## రాజీవ్ యువ వికాసం పథకం గడువు పొడిగింపు

- జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం



తొలిఅడుగు, హుజురాబాద్, ఏప్రిల్ 14 : ప్రజా పాలన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతి యువకుల ఉపాధి కోసం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం బ్యాంకు లోన్స్ గడవు ఈనెల 14 నుండి 24 వరకు పొడిగింపును నిరుద్యోగ యువతి యువకులు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి పథంలో నడవాలని జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం అన్నారు సోమవారం రోజున జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో వారు మాట్లాడుతూ ప్రజా పాలన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలంగాణ మంత్రి వర్గం తెలంగాణ రాష్ట్రంలో ఉన్న యువతి యువకులను అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రాజీవ్ యువ వికాసం పథకం కోసం తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో 6000 కోట్లను కేటాయించడం జరిగిందని గత భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం 9 సంవత్సరాల పరిపాలనలో యువతి యువకులు ఉన్నత చదువులు చదివినప్పటికీ ఉపాధి అవకాశాలు,ఉద్యోగాలు లేక అనేక ఇబ్బందులకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు నిరుద్యోగ యువతీ యువకుల ఉపాధి కోసం రాజీవ్ యువ వికాసం పథకాన్ని తీసుకువచ్చిన ప్రజా పాలన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర ఆర్థిక, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు లకు హుజురాబాద్ నియోజకవర్గం నిరుద్యోగ యువతి యువకుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సామాజిక విప్లవ కారుడు అంబేద్కర్ ఎస్ఐ యుగేందర్ గౌడ్



తొలి అడుగు వలిగొండ మండలం ఏప్రిల్ 14 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం సమాజంలో కులవ్యవక్షత అసమానతలు, అంటరానితనం,దోపిడీ దౌర్జన్యాలకు వ్యతిరేకంగా జీవితాంతం పోరాడిన సామాజిక విప్లవకారుడు అంబేద్కర్ అని ఆయన ఆశయ మార్గంలో కృషి చేద్దామని ఎస్సై యుగంధర్ గౌడ్,డాక్టర్ జ్యోతి,సిపిఎం మండల కార్యదర్శి, సిర్పంగి స్వామి,సిపిఐ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య లు పిలుపునిచ్చారు. ఈరోజు సామాజిక ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా బస్టాండ్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం మహనీయుల ఉత్సవాల సభను నిర్వహించారు. ఈ సభకు సాయిని యాదగిరి,దుబ్బ దానయ్య సలబద్రి మహేందర్ లు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుహాజరైన వారు మాట్లాడుతూ అంబేద్కర్ జ్యోతిబాపూలే జగ్జీవన్ రామ్ లు అట్టడుగు వర్గాల నుండి అనేక అసమానతలు ఎదుర్కొని ఉన్నత విద్యను అభ్యసించి పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు హక్కులు అవకాశాల్ని కల్పించిన గొప్ప మహనీయులని వారి ఆశయ మార్గంలో ముందుకు సాగాలని వారిచ్చిన స్ఫూర్తితో రాజ్యాంగం మరియు హక్కులు అవకాశాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ముఖ్యంగా యువకులపై ఎక్కువగా ఉందని పిలుపునిచ్చారు . మహనీయులు సమాజం మారాలంటే విద్యనే ఆయుధంగా మలుచుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారని నేడు యువతి యువకులు చెడు వ్యసనాలకు దురాలవాట్లకు లోనై విద్యకు దూరమవుతున్నారని అన్నారు విద్యార్థులను,యువకులను చెడు వ్యసనాలకు లోను కాకుండా విద్యను ప్రత్యేకంగా అందించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాపోలు పవన్ కుమార్, శీలం స్వామి, దుబ్బ రామచందర్,దుబ్బ లింగం,ఎల్లంకి మహేష్,నాన చర్ల రమేష్,సలిగంజి బిక్షపతి,పోలేపాక శంకర్, పోలపాక మత్స్యగిరి,మస్కు నరసింహ,కందుల అంజయ్య,ఎర్ర మహేష్,ఏడవెల్లి అనిల్,సుద్దాల సాయికుమార్,సూరారం మధు,జనగాం బాను,బోడిగే లింగస్వామి, బిక్షపతి గౌడ్,పాలకూర్ల మల్లేశం గౌడ్,కలిమేర నరేష్,తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను సాధిద్దాం బిజెపి నాయకులుచిట్టెడి అభితేజ్ రెడ్డి

తొలి అడుగు వలిగొండ మండలం ఏప్రిల్ 14 : యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత ,సంఘసంస్కర్త. ఇతను అంటురానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారు. అతని ఆశయాలు సాధన కోసం కృషి చేయాలని బిజెపి యువ నాయకులు చిట్టెడి అభితేజ్ రెడ్డి అన్నారు. మండలంలోని అరూరు గ్రామంలో సోమవారం రోజున అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించి, ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని నాయకులు,పెద్దలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.